కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 03, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

- భద్రాద్రి జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక

3

## ఏ ప్రభుత్వం వచ్చినా.. ఆరోగ్యానికి అధిక నిధులు కేటాయించండి



3




## హ్యాట్రిక్ ఖాయం

- అభ్యర్థుల విజయానికి అంకితభావంతో పనిచేసిన వారికి కృతజ్ఞతలు..
- బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, మూడోసారి సీఎంగా కేసీఆర్ పగ్గాలు చేపడతారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 30 న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మా పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పార్టీ అభ్యర్థుల విజయానికి అంకిత భావంతో కష్టపడ్డారని అందుకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తాతా మధు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కష్టపడ్డ ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు వివిధ హోదాల్లో పని చేసిన సీనియర్ నాయకులకు, నియోజకవర్గ సమన్వయ కర్తలకు జిల్లా పార్టీ తరఫున శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉమ్మడి జిల్లాలో పార్టీ అభ్యర్థులకు నిత్యం దిశా నిర్దేశం చేస్తూ, ఎన్నికల ప్రక్రియకు వెన్నుదన్నుగా నిలచిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి మరియు శ్రీ హరీష్ రావుకి జిల్లా పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నాతో పాటు జిల్లా ఎన్నికల సమన్వయ బాధ్యతలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కంటే ఈ ఎన్నికలు భిన్నంగా జరిగాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైపు ప్రజలు నిలబడ్డారు. మా పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్య మంత్రి కాబోతున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ని యోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, సమన్వయ కమిటీ సభ్యులు డోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామంటున్నారు

మాజీ ఎంపీ, సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి



3వ పేజీలో..

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

కెరటం న్యూస్, భద్రాద్రి జిల్లా బ్యూరో: కౌంటింగ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీ.సీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ సాయుధ బలగాల పహారా చేపట్టినట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఐదు నియోజకవర్గాల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశామని చెప్పారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం నిశిత పరిశీలనకు సీ.సీ కెమెరాల ను అమర్చి మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. కౌంటింగ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్త కుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ లకు ఏర్పాటు చేసిన సీల్స్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలలో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, మంగిలాల్, శిరీష, కార్తీక్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల విజయోత్సవ ర్యాలీ నిషేధం

- వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలి
- బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలో గల ప్రజలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కార్యకర్తలకు మధిర అసెంబ్లీ కి జరిగిన ఎన్నికలలో భాగంగా ఈనెల 3వ తారీఖున ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నది. మండలంలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్ముగూడటం చట్టరీత్యా నేరమని బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ ప్రజలకు తెలియజేశారు. ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలకు తెలియజేస్తున్నాము.. కావున ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం విధించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయనీ,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# డిగ్రీ కళాశాల సహాయ అధ్యాపకురాలు పి.అనితకి డాక్టరేట్ ప్రధానం..

నేలకొండపల్లి, కెరటం న్యూస్: నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాప కురాలు పి.అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. భౌతిక శాస్త్ర విభాగంలో ఓయూ సీనియర్ ప్రొఫెసర్ డి. కరుణ సాగర్ పర్యవేక్షణలో "స్టడీస్ ఆన్ లైట్ ఇంటెన్సిటీ డిస్ట్రిబ్యూషన్ ఎట్ ది ఫోకస్ అండ్ అవుటాఫ్ ఫోకస్ ప్లేన్స్ ఆఫ్ ఆప్టికల్ సిస్టమ్స్ విత్ కాంప్లెక్స్ పీపుల్ ఫంక్షన్" అనే అంశంపై సమర్పించిన గ్రంథానికి గాను డాక్టరేట్‌ను ప్రదానం చేశారన్నారు. ఆమె ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సహాయ అధ్యాపకురాలు గా తన సేవలను అందిస్తున్నారన్నారు. తమ కళాశాల అధ్యాపకురాలు అనిత డాక్టర్ పొందడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉన్నతమైన డిగ్రీ సాధించడం పట్ల కళాశాల కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతితో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎన్. మాధవరావు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ పి. అనితను అభినందించారు.



## బీపీ, షుగర్ మెగా క్యాంపు

# పేదలకు ఓ వరం..

## మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్



బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక క్యాంపును సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక మేఘ శ్రీ హాస్పిటల్ నందు విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ క్యాంప్ బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహి స్తున్నామన్నారు. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ . మాట్లాడుతూ.. బీపీ, షుగర్ తో బాధపడుతున్న వారు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి, అనారోగ్యంతో ఉన్నవారు ప్రతి నెల వైద్యపరీ క్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబు ల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బీపీ, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమన్నారు. ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. రూ.100 కే నిపుణులైన వైద్యులు పరీక్షించి, నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు ప్రతి ఆదివారం జనరల్, ఆర్థో, డెర్మటాలజీ, ఫిజియోథెరపీ తదితర సేవ లందిస్తున్నామన్నారు. అన్ని రకాల జబ్బులకు 24/7 అను భవజ్ఞులైన వైద్యులచే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినించుకోవాలని కోరారు. ప్రతి నెల నిర్వహించే క్యాంపు సేవలను ప్రజలకు అందిస్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జనరల్ వైద్యులు డా.సాయి కుమార్, క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపీడబ్ల్యూవిఏస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, సాధన పల్లి అమర్నాథ్, యంగల గిరి పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- విలేకరుల సమావేశంలో పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, డిసెంబర్ 2: రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టంచేశారు. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణం చేస్తారని తెల్చి చెప్పారు. ఖమ్మంలోనూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించడం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఖమ్మం మమత ఆసుపత్రి ఆవరణలోని తన నివాసంలో శనివారం నిర్వహించిన నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒకరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వారి మనసులు గెలుచుకొని మనం మళ్లీ అధికారంలోకి వస్తామని అన్నారు. మొదటిసారి కూడా కేవలం 63 సీట్లతోనే కేసీఆర్ అధికారంలోకి వచ్చినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని, తెలంగాణను అస్థిరపరచడానికి ఎందరో ప్రయత్నించారని అన్నారు.

# ఎర్ర నాగుల వెంకట నరసమ్మకు సిపిఎం ఘన నివాళి

బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవెల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ ఎర్రనాగుల వెంకట నరసమ్మ (105) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో పరమపదించారు. మృతురాలికి 12 మంది సంతానం 8 మంది కొడుకులు, నలుగురు కూతుళ్లు ఉన్నారు. వీరి పార్థివ దేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సందర్శించి ఆమె పార్థివ దేహం పై ఎర్రజెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. వీరితోపాటు పార్టీ శాఖ కార్యదర్శి పెద్దప్రోలు కోటేశ్వరావు, గ్రామ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, ఆళ్ల ప్రసాదు, పార్టీ సభ్యులు మాదినేని నరసింహారావు, ఆళ్ల హనుమంతరావు, కోనంగి వేణు తదితరులు కామ్రేడ్ ఎర్రనాగుల వెంకట నరసమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

## భద్రాద్రి జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక




కెరటం న్యూస్, భద్రాద్రి జిల్లా బ్యూరో

3వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శాసనసభ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు విధులు కేటాయించిన లెక్కింపు సిబ్బందిని ర్యాన్డమైజేజన్ ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో లెక్కింపు పరిశీలకులు గణేష్, వినేశ్ కుమార్, రిటర్నింగ్ అధికారుల సమక్షంలో లెక్కింపు సిబ్బంది 2వ విడత ర్యాన్డమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగనున్న లెక్కింపు ప్రక్రియ పర్యవేక్షణకు ఐదుగురు పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. కొత్తగూడెంకు కమల్ కిషోర్, ఇల్లందుకు హరి కిషోర్, అశ్వారావుపేటకు వినేశ్ కుమార్, భద్రాచలంకు గణేష్, పినపాకకు కంటి శేఖర్ సింగ్ పరిశీలకులుగా వ్యవహరించనున్నట్లు ఆమె చెప్పారు. మూడవ మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఆదివారం ఉదయం పూర్తి చేస్తామని చెప్పారు. ఓట్లు లెక్కింపుకు 14 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పా రు. పినపాక 18 రౌండ్లు, ఇల్లందు 18 రౌండ్లు, కొత్త గూడెం 19, అశ్వారావుపేట 14, భద్రాచలంకు 13 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓట్లు లెక్కింపునకు సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు.

రౌండ్లు తదుపరి ఎన్నికల సంగం పోర్టల్ లో టేబుల్ వారిగా అప్లోడ్ చేయాలని, అప్ లోడ్ చేయుటలో తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రతి రౌడ్ షీట్ లో రిటర్నింగ్ అధికారి, పరిశీలకుల చే ధ్రువీకరణ చేయాలని చెప్పారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని మొబైల్ ఫోన్స్ డిపాజిట్ చేసేందుకు హాలు బయట కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సిబ్బంది ఉదయం 6 గంటలకు హాజరు కావాలని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. స్ట్రాంగ్ రూము నుండి లెక్కింపు కేంద్రంలోకి కంట్రోల్ యూనిట్లు తరలింపులో క్రమ పద్ధతి పద్దతి పాటించాలని చెప్పారు. ప్రతి రౌండ్ పర్యవేక్షణకు సెక్టార్ అధికారులను నియమించాలని చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్ పాల్గొన్నారు.

### శీతాకాల సమావేశాల్లో ప్రజా వ్యతిరేక

# విధానాలను అడ్డుకుంటాం

- ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున బీఆర్ఎస్ గళం..
- పార్లమెంటరీ అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్



సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని పార్లమెంటరీ లైబ్రరీ భవనంలో శనివారం జరిగిన అఖిల పక్ష సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు పాల్గొ న్నారు. శీతాకాల సమావేశాల్లో చేపట్టే ముఖ్యమైన అంశాల ను చర్చించడానికి. ఉభయ సభలు సజావుగా సాగేందుకు ఉద్దేశించిన ఈ ఆల్ పార్టీ మీటింగ్ లో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేశారు. ధరలు పెరుగుదల, నిరుద్యోగ సమస్య, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ప్రజా సమస్యలపై చర్చించడంతో పాటు రైతుకు కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టాలపై ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని అఖిల పక్ష సమావేశంలో కేంద్రాన్ని పట్టుబట్టినట్లు నామ నాగేశ్వర రావు తెలిపారు. కేవలం బిల్లులపైనే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. తెలంగాణాకు సంబంధించి పెండింగులో ఉన్న నిధులను విడుదల చేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ధరలు పెరుగుదలతో ప్రజలు బతుకులు దుర్భ రంగా మారాయని, ఆకాశాన్నంటిన ధరలను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. నిరుద్యో తో యువత అల్లాడిపోతుందని, తక్షణమే ఈ అంశంపై కూడా ప్రధానంగా చర్చించాలని కేంద్రాన్ని కోరినట్లు నామ పేర్కొన్నారు. కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టంపై కీలక చర్చ జరిపి, రైతులను ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

### ఏ ప్రభుత్వం వచ్చినా.. ఆరోగ్యానికి

# అధిక నిధులు కేటాయించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు కీలక రంగంగా వున్న హెల్త్ కు అధిక నిధులు కేటాయించి ప్రజల ప్రాణాలను రక్షించాలి అని పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ప్రతి నెల నెలా జరుగుతున్న ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి పంక్షన్ లో జరిగింది. డాక్టర్లు పర్యవేక్షణలో 500 మందికి షుగర్, బిపి, ఫిట్స్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు అందజేశారు. కంటి , ముక్కు, గొంతు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో విద్య, ఆరోగ్య రంగాలకు కీలక భూమిక పోషిస్తాయని అని, ఈ రెండింటినీ పూర్తిగా ప్రభుత్వపర్వం చేయాలని కోరారు. ఉచితంగా విద్యార్థులకు చదువుకొనే అవకాశం ఇవ్వాలని, అలాగే ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్య రంగాన్ని ప్రభుత్వం తన ఆధీనంలో తీసుకుని నిమ్స్ లాంటి ఆధునిక హాస్పిటల్స్ ను నిర్మించాలని కోరారు. మూడు రాష్ట్రాల నుంచి పేషెంట్లు ఖమ్మం నగరానికి వస్తున్నారు అని, వెంటనే ఖమ్మం నగరంలో నిమ్స్ తరహాలో నూతన ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




ప్రముఖ వైద్యులు సి భారవి, కొల్లి అనుదీప్,జెట్ల రంగా రావు, పిల్లలమర్రి సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు మాదినేని రమేష్, పి.ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, శివ నారయణ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , పి.వాసు, జె.వెంకన్న బాబు, భద్రం, పి కృష్ణారావు,టి జనార్ధన్ స్వామి,టి వెంకట్రావు,వి మెహన్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామంటున్నారు: రేణుకా చౌదరి

కెరటం న్యూస్, ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణతో పాటు ఏపీ రాష్ట్ర నేతలు, ప్రజలు ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అంచనాలను వెలువరించినప్పటికీ ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మాల్సిన అవసరం లేదని, ఎగ్జాక్ట్ పోల్స్‌ను నమ్ముదామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా తమదే విజయం అని ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు, అందరూ టెన్షన్‌గా ఉన్న సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీ రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లాక్కుందని%ా% ఈసారి పరిస్థితి వేరుగా ఉందని చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థుల నుంచి తమకు ఫోన్లు వస్తున్నాయని%ా% తనకు కూడా కొందరి నుంచి ఫోన్లు వచ్చాయని తెలిపారు. తమను మర్చిపోవద్దని, తమను గుర్తుంచుకోవాలని, అవసరమైతే తాము కాంగ్రెస్ కు మద్దతుగా ఉంటామని బీఆర్ఎస్ అభ్యర్థులు ఫోన్లు చేసి చెపుతున్నారని అన్నారు. తమకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు.



## తిరుమల శ్రీవారి సన్నిధిలో మాజీ మంత్రి తుమ్మల

సోమేష్ బండ్ల, కెరటం న్యూస్ తిరుపతి

గడిచిన నెల రోజులుగా ఎన్నికల ప్రచారంలో పూర్తిగా నిమగ్నమైన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నవంబర్ 30న జరిగిన పోలింగ్ తో కొంత ఉపశమనం పొందేందుకుగాను ఆయన తిరుమలకు వచ్చారు. ఈ మేరకు శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అనంతరం ఖమ్మం కు తిరుగు ప్రయాణమయ్యారు. కాగా ఆదివారం (నేడు) ఓట్ల లెక్కింపు ఉంది.